“తమ వెంట కుక్కను తీసుకు వెళుతున్న ప్రయాణీకుల సమూహాన్ని, మరియు (తమ జంతువుల మెడలో) గంట కలిగిన ఉన్న ప్రయాణీకుల సమూహాన్ని దైవదూతలు అనుసరించరు.”

అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : “రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం
ఇలా పలికినారు: “తమ వెంట కుక్కను తీసుకు వెళుతున్న ప్రయాణీకుల సమూహాన్ని, మరియు (తమ జంతువుల మెడలో) గంట కలిగిన ఉన్న ప్రయాణీకుల సమూహాన్ని దైవదూతలు అనుసరించరు.” [ప్రామాణికమైన హదీథు] [ముస్లిం నమోదు చేసినారు:]

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేస్తున్నారు: ప్రయాణంలో ఉన్న వారిని, ఒకవేళ వారి వెంట కుక్క గానీ ఉన్నట్లయితే, లేక వారి వెంట ఉన్న జంతువుల మెడలో, ఆ జంతువులు కదిలినపుడల్లా మ్రోగేలా గంట కట్టి ఉంటే, ఆ ప్రయాణీకులను దైవదూతలు అనుసరించరు.

http://www.sunnah.global/hadeeth/te/show/8951